

కమ్యూనిస్టుల్లారా.. కలిసి రండి : సిఎం రేవంత్ (మెయిన్‌లో)


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
సోమవారం | 22 ఏప్రిల్, 2024 | పేజీలు : 4


## ప్రశాంతంగా బిఎల్‌వి ప్రవేశ పరీక్ష



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 6,8 వ తరగతుల్లో ఖాళీగా సీట్లకు నిర్వహించిన బిఎల్‌వి పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 507 మంది విద్యార్థులకు గాను 457 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 50 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరిండెంట్, ప్రిన్సిపల్ సిహెచ్ ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్,తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించారు. కార్యక్రమంలో డిపార్టుమెంట్ అధికారి జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



సూర్యాపేటలో వర్షం (మెయిన్‌లో)

## సూర్యాపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు
# వడ్డె ఎల్లయ్య అదృశ్యం

### నాలుగు రోజుల నుండి ఇంటికి రాకపోవడంతో... పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డె ఎల్లయ్య అదృశ్యమయ్యారు. ఈనెల 18న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణ జిల్లా జగ్గయ్యపేటలో ఓ పంచాయతిలో పెద్దమనిషిగా వెళ్లిన ఆయన నాలుగు రోజులుగా ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంత ఓ పాటు సూర్యాపేట పట్టణపోలీసులను కూడా ఆశ్రయించారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వడ్డె ఎల్లయ్యను ఓ అపరిచిత మహిళ తనకు జగ్గయ్య పేటకు చెందిన ఓ వ్యక్తి డబ్బులు అప్పుగా తీసుకోని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని తనకు న్యాయం చేయాలంటూ వారం రోజుల క్రితం ఎల్లయ్యను ఆశ్రయించినట్లు చెప్పారు. ఈ పంచాయతీ కోసం అంజయ్య అనే ఓ వ్యక్తితో కలిసి తన కారులో జగ్గయ్యపేటకు వెళ్లారు. ఎల్లయ్యను ఆశ్రయించిన మహిళ హైద్రాబాద్ నుండి కోదాడ వరకు వచ్చిన అనంతరం ముగ్గురు కలిసి జగ్గయ్యపేటకు వెళ్లారు. అపరిచిత మహిళకు అప్పు ఇచ్చే వ్యక్తిని కలిసి తిరిగి డబ్బులు ఇవ్వాలంటూ నిలదీనట్లు సమాచారం. దీంతో అప్పు తీసుకున్న సదరు వ్యక్తి తన ఇంటికి ఎల్లయ్య ఒక్కరే వస్తే డబ్బులు ఇస్తానంటూ నమ్మబలికి అపరిచిత మహిళను, ఆయన వెంట వెళ్లిన అంజయ్యను ఓ హోటల్ వద్ద వదిలి ఎల్లయ్య కారులోనే వారు ఇద్దరు వెళ్లారు. గంటకు పైగా తిరిగి రాకపోవడంతో హోటల్ వద్ద ఉన్న అపరిచిత మహిళ మూత్ర విసర్జనకు వెళ్లాలంటూ అంజయ్యకు చెప్పి బస్టాండ్ వరకు వెళ్తామని తీసుకెల్లినట్లు చెప్పారు. హోటల్‌లో ఉన్నమూత్రశాలలో విసర్జన చేయవచ్చుని అంజయ్య సదరు మహిళకు చెప్పిన వినకుండా ఆటోలో బస్టాండ్ వరకు తీసుకెళ్లింది. అంజయ్యను బస్టాండ్‌లో కూర్చోబెట్టి మూత్రశాలకు వెళ్లి అర్థగంటైన తిరిగి రాలేదు. సదరు మహిళకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ రావడంతో చుట్టుపక్కల వెతికిన ఆయన తిరిగి వడ్డె ఎల్లయ్యకు ఫోన్ చేయగా అతనికి ఉన్న రెండు నెంబర్లు స్విచ్ ఆఫ్ కావడంతో కంగారుపడ్డాడు. అక్కడి నుండి కుటుంబ సభ్యులకు అంజయ్య సమాచారం ఇచ్చాడు. ఎల్లయ్య గతంలో మావోయిస్టు పార్టీలో పని చేసి జనజీవన శ్రవంతిలో కలిశారు. సూర్యాపేట మండలం ఎల్కారం గ్రామం కాగా బిఆర్ఎస్ నాయకులు, ఆ గ్రామ సర్పంచ్ గా పని చేసిన ఒంటెద్దు వెంకన్న హత్య మూడేళ్ళ క్రితం జరగగా అందులో ఎల్లయ్య ప్రధాన నిందితుడిగా ఉన్నారు. జైలు జీవితం గడిపిన ఆయన బెయిల్‌పై ఏడాది క్రితం బయటికి వచ్చారు. మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ ను హత్య చేసేందుకు సూపారి తీసుకున్నాడనే ఆరోపణలపై పలు సెక్షన్ల క్రింద కేసులు ఆయనపై నమోదయ్యాయి. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అనుచరుడిగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కృష్ణ, సూర్యాపేట జిల్లాల పోలీసులు ఎల్లయ్య ఆచూకి కోసం ముమ్మర గాలింపులు చేట్టారు. అనుమానం ఉన్న వారిని అదుపులో తీసుకోని పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది. ఎల్లయ్య ప్రాణాలతో ఉన్నాడా.. లేక హత్యకు గురయ్యాడ అనే అనుమానాలు కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రశ్నగా మిగిలింది.



## 'మేడే'ను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మేడే కార్యక్రమాన్ని అన్ని వర్గాల కార్మికులు, కర్షకులు ఐక్యమై విజయవంతం చేయాలని జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. ఆదివారం మేడేను విజయవంతం చేయాలని తోపుడుబండ్ల కార్మికుల ఆధ్వర్యంలో సమావేశం, కార్మికులతో కలిసి మాట్లాడారు. ప్రపంచంలోని కార్మికులు కార్మికుల హక్కుల సాధనకు ఐక్యం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చిరు వ్యాపారులను ఆదుకునేందుకు రుణాలు అందించాలన్నారు. తోపుడుబండ్ల కార్మిక సంఘం అధ్యక్షులు ప్రకాష్, దయామని, పానగట్టి శ్రీను, గంట యాకోబు, హుస్సేన్, వీరమ్మ, కవిత, మాణిక్యమ్మ, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సంత్‌నిరంకారి సేవా కార్యక్రమాలు అభినందనీయం



### సూర్యాపేట ఎంఎల్ఎ జగదీష్‌రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సమాజంలో సంత్ నిరంకారి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్ఎ జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం సంత్ నిరంకారి ఆధ్వర్యంలో మానవ ఐక్యత దినోత్సవం పురష్కరించుకుని ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంత్ నిరంకారి ఆధ్వర్యంలో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత బలోపేతం చేయాలని, తనవంతు సహాయ సహకారాలు కూడా ఎల్లప్పుడు ఉంటాయన్నారు. సంత్ నిరంకారి ముఖి కడారు సరళదేవి మాట్లాడుతూ బాబా బలిదానం సందర్భంగా మానవ ఐక్యత దినోత్సవంలో భాగంగా సంత్ నిరంకార ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు కడారు నర్సింహరెడ్డి, విద్యాసాగర్, రమాదేవి, శోభ, నిర్మల, అంజలి, రాజేష్, హరిష్ తదితరులు పాల్గొన్నారు.

# 'కంచర్ల కృష్ణారెడ్డి గెలుపునకు కృషి చేయండి'

ప్రజాపక్షం/కోదాడ: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నల్లగొండ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమిష్టి కృషితో సత్తా చాటాలని నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త కటికం సత్తయ్యగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మోతె,నడిగూడెం, మునగాల మండలాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వందరోజుల్లోనే సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన విషయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించి నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థికి అధిక ఓట్లు వచ్చే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఉద్యమనేత మాజీ సిఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలో అగ్రస్థానంగా నిలిపిన పరిస్థితు



లను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్న వాస్తవాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సాగు,తాగునీరు అందించలేక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తివేసిందని విమర్శించారు. చిన్న చిన్న మనస్పర్ధలు తొలగించుకుని నైరాశ్యాన్ని వీడి పార్టీకి పూర్వవైభవం తెచ్చే బాధ్యత నాయకులదే అన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఈ నెల 23న మోతె,నడిగూడెం, మునగాల మండలాలలో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి సభలను విజయవంతం చేసేందుకు నాయకులు సన్నద్ధం కావాలన్నారు. మండల కేంద్రాలలో నిర్వహించే సమావేశాలకు 5వేలకు పైగా పార్టీ శ్రేణులు పాల్గొనే విధంగా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో పార్టీ శ్రేణులకు వెన్నంటి ఉంటానని అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, తొగరు రమేష్, పల్లా నర్సిరెడ్డి,సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, రామ్‌రెడ్డి, సీతారాములు, ఏలూరు వెంకటేశ్వరరావు, యలక వెంకటరెడ్డి, అనంతల ఆంజనేయులు, వట్టికూటి చంద్రయ్య, నాగిరెడ్డి, ఉడుం కృష్ణ, పల్పు మన్సూర్, మిక్కిలినేని సతీష్, ఇంద్రశేఖరెడ్డి, కొండా వెంకన్న, నలమా ద నారాయణరావు, దున్న సుధాకర్, రాంబాబుగౌడ్, వీరయ్య, జగ్గయ్య పాల్గొన్నారు.

## భాస్కర్‌రావుపై ఆరోపణలకు కట్టుబడి ఉన్నా

కాంగ్రెస్‌నాయకుడుస్కైలాబ్‌నాయక్



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్‌నాయక్ అన్నారు.ఆదివారంఆయనఇంట్లోసమావేశంలో మాట్లా డుతూ బహిరంగ చర్చ అమరవీరుల స్థూపం వద్దగాని అంబేద్కర్, రాజీవ్‌గాంధీ విగ్రహం, ఎన్‌టీఆర్ విగ్రహం, గాంధీ విగ్ర హం ఎక్కడ అంటే అక్కడ తాను సిద్ధమని, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు. భాస్కర్‌రావు పదేండ్ల కాలంలో అవినీతి, అక్రమాల్లో మునిగి తేలారన్నారు. యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో,నియోజకవర్గంలోతన బినామీలకే పను లు, కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో అక్రమాలకు పాల్పడిన భాస్కర్‌రావుపై విచారణ జరిపి శిక్షించాలన్నారు. నియోజకవర్గంలో గత పది సంవత్సరాల నుంచి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్న భాస్కర్‌రావు తాను చేసిన అభివృద్ధి ఏం లేదన్నారు. భాస్కర్‌రావుఅభివృద్ధిపైచర్చకు తేదీ నిర్ణయించాలన్నారు. మిర్యాలగూడలోరజక నాయకులు, వ్యాపారస్తులు, అధికారులు 150మంది ఫోన్ ట్యాపింగ్ చేసి బెదిరించి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో ఒక డివిజన్ స్థాయి అధికారిని బెదిరించి పనులు చేయించుకున్నారన్నారు. ఒక రైస్ మిల్లర్‌ను మిల్లర్‌ను బెదిరించి రూ.2కోట్లు తీసుకున్నారని ఆరోపించారు. బినామి కాంట్రాక్టర్లతో కోట్ల రూపాయలు దండుకున్నారని, మిర్యాలగూడలో పది సంవత్సరాల కాలంలో గుట్కా, ఇసుక, కంకర మాఫియాలకు మద్దతిచ్చి కోట్లాది రూపాయలను అక్రమంగా సంపాదించారన్నారు. ప్రభుత్వ భూములున్న చోట వెంచర్లు వేసింది నిజం కాదాఅని, వైదేహివెంచర్‌లో ప్రభుత్వ భూమిఉంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఒక బీసీ నాయకుడిని బెదిరించి సంతకాలు పెట్టించుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

## ఘనంగా బూరుగడ్డలో తిరుకళ్యాణ ఉత్సవాలు



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్: మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి ఆలయం నంద అధ్యయన తిరుకళ్యాణ మహోత్సవములు ఆదివారం మూడవరోజుకు చేరుకున్నాయి.మహోత్సవములలో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారికి ఉదయం సేవాకాలం,బాలభోగం తీర్థప్రసాద గోష్టిని నిర్వహించారు.సాయంత్రం స్వామి వారిని గ్రామ తిరువీధులలో ఊరేగింపు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో ఎమ్.పి లక్ష్మణ్‌రావు,ముడుంబై శ్రీనివాస చార్యులు, శేషాచార్యులు, లక్ష్మీ నాదాచార్యులు, ముడుంబై హరీష్‌కుమారచార్యులు, మనోహరచార్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, నరసింహారావు,గురవయ్య, బత్తిని వీరబాబు, పార్ధనబోయిన గంగయ్య, వేముల నరసింహారావు,మేరిగ కవిత, ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార కేంద్రంగా మల్లేపల్లి అడుగులు : గుత్తా సుఖేందర్



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:మండలకేంద్రంలోని విష్ణు కాంప్లెక్స్‌లో ఆదివారం నూతనంగా ప్రారంభించిన మాంగళ్య బాంక్వెట్స్ ఫంక్షన్ హాల్ సందర్భంగా నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం, శ్రీ పద్మదేవి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్, మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్‌లు పాల్గొని కళ్యాణంను వీక్షించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రం వ్యాపార పరంగ అభివృద్ధి చెందడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. మల్లేపల్లిలో హైదరాబాద్ తరహా ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. అనంతరం వారిని షాపింగ్ మాల్ యజమాన్య సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, టీపీసీసీ సభ్యులు డా. వేణుధర్ రెడ్డి, తిరందాసు కృష్ణయ్య, ముత్యాల సర్వయ్య, ముక్కమళ్ల వెంకటయ్య గౌడ్, రైతుబ మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, రమావత్ దస్రునాయక్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, రమావత్ తులసిరామ్, షాపింగ్ మాల్ యజమాన్య సభ్యులు బీరేళ్ల వెంకన్న, పొనగంటి మల్లయ్య, సముద్రాల జ్ఞానేశ్వర్, దేశిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఎంపి ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి'

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: వచ్చే ఎంపి ఎన్నికల్లో ప్రజలు చైతన్యవంతంగా ఆలోచించి ఓటు వేయాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవకాశవాద రాజకీయాలు పెరిగిపోతున్నాయని సంతలో సరుకులాగా ఓట్లు కొనుగోలు చేస్తున్నారని, వీటన్నటిని ప్రజలు గమనించి ప్రజల కోసం పనిచేసే వారు సమాజ అభివృద్ధి కోసం పాటుపడే లౌకికవాదులను ఎన్నుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో పోటీచేసే వారు అత్యధికులు కోటీశ్వరులని ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తరువాత కోట్లను దండుకోవడానికి కార్పోరేట్లరు పయనమయ్యారన్నారు. వీటన్నింటిని చట్టాలు ఆపలేకపోతున్నాయని ప్రజలే వీరికి ఓటు రూపంలో గుణపాఠం చెప్పాలన్నారు. మతం పేరుతో ప్రజలను మభ్య



పెట్టి దేవుళ్ల సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని ప్రజలను నమ్మగొలుపుతూ మోసం చేస్తున్నారని,అధికారంలోకి వచ్చిన ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఎంపి ఎన్నికల్లో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, సిపిఎం హుజూర్‌నగర్,మేళ్లచెర్వు మండల కార్యదర్శులు పోసన బోయిన హుస్సేన్, వట్టెపు సైదులు, పాశం వెంకటనారాయణ, మహిళా సంఘం నాయకురాలు దుగ్గి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## 23న హనుమాన్ జయంతి ఉత్సవాలు

ప్రజాపక్షం/నల్లగొండ: హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి చందనా దీప్తి తెలిపారు. ఈ నెల 23న నిర్వహించే హనుమాన్ శోభాయాత్రలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన మార్గం ద్వారా,సమయపాలన పాటిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకోవాలన్నారు. శోభ యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే విధంగా నినాదాలు చేయరాదన్నారు.సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి భారీ మెజార్టీ ఖాయం

మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్



ప్రజాపక్షం/చండూరు మున్సిపాలిటీ : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయం అని కాంగ్రెస్ చండూరు మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ సందర్భంగా ఆదివారం మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో భారీగా భువనగిరికి తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, కలిమికొండ జనార్దన్ , నల్లగంటి మల్లేశం, గందురి జనార్దన్ , భీమనపల్లి శేఖర్ ,పున్న ధర్మేందర్, రాంమూర్తి, ఇరిగి వెంకటేశం,సంకోజు బ్రహ్మం, కల్లెట్ల మారయ్య, కేసాని కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ప్రచారం



ప్రజాపక్షం/ రామన్నపేట: మండలంలోని మునిపంపుల గ్రామంలో బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేయాలని కోరుతూ బీజేపీ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరచారి, దోగిపర్తి భాస్కర్, ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, కూనూరు ఆంజనేయులు, చొల్లేటి చంద్రశేఖర్, కర్నాటి నరేష్, కర్నాటి రాము, బేతు ధర్మేందర్, దేవసరి భద్రయ్య, కొమ్ము యాదయ్య, కట్కూరి భిక్షపతి, కూనూరు సుధాకర్, కడగంచి జంగయ్య, సుర్వి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చామల గెలుపు కోసం...



ప్రజాపక్షం/చండూరు: భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం పిలుపునిచ్చారు. చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా ఆదివారం చండూరు కాంగ్రెస్ మండల నాయకులు ఓంకారం ఆధ్వర్యంలో భువనగిరికి తరలివెళ్లారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో కూడ అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఓంకారం అన్నారు.పల్లె వెంకన్న, ఎండి సుజాఉద్దీన్, అబ్బనబోయిన లింగయ్య యాదవ్, సాపిడి రాములు, కదారి లక్ష్మణ్ యాదవ్, భూతరాజు ఆంజనేయులు,గజ్జెల కృష్ణారెడ్డి, గంట సత్యం, తులసయ్య, పోలు వెంకటరెడ్డి, ఇరిగి రాజు, కురుపాటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరిపై సత్యనారాయణ ఆశీస్సులు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: మండల పరిధిలోని గౌరికుంట తండా మాజీ సర్పంచ్ రమావత్ రాజేశ్వరి దీప్‌లాల్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆదివారం దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమార్ సత్యనారాయణ వ్రతంను వీక్షించారు. సత్యనారాయణ స్వామి ఆశీసులు అందరిపై ఉండాలని కోరారు. ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, రైతుబ మాజీ అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్, రావుల వెంకటయ్య, రమావత్ తులసిరామ్, గోవిందనాయక్, రమావత్ కృష్ణ, బోడ్డుపల్లి కృష్ణ, రమావత్ వినోద్, హరి కృష్ణ, పూజారి చందు సాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాంసం విక్రయాల్లో వైద్యుడి అనుమతి తప్పనిసరి

**మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్**

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** మున్సిపాలిటీలో మటన్ వ్యాపారం చేసే వారు తప్పని సరిగా మున్సిపల్ కబేళ నందు వెటర్నరి డాక్టర్ అనుమతి ద్వారా మున్సిపల్ ముద్రగల యాట మాంసాహారాన్ని మాత్రమే విక్రయిం చాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటిలోని కబేళ వెటర్నరి డాక్టర్ జానయ్య యాటలకు పరీక్షలు నిర్వహించి మున్సిపల్ ముద్ర వేసిన యాటలను కోసి అమ్మాలని సూచించారు. ప్రజలు మున్సిపల్ ముద్రలు ఉన్న యాటలను మాత్రమే కొనుగోలు చేసుకోవాలని, అలా లేని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఆది వారం రోజున ఇదే విధంగా జరుగుతుందని అన్నారు. ఎవరైన వైద్య పరీక్షలు లేకుండా మా ంసం విక్రయిస్తే పదివేల రూపాయల జరిమాన విధిస్తామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మస్తాపురము, సురేష్, బూర సతీష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, మున్సిపల్ జవాన్లు కొండేటి వెంకన్న, పరుశురాములు, పొతుగంటి వేణు, శ్రావణ్ కుమార్, కంరుద్దీన్, దండా ఉపేందర్, మహేష్, నర్సింహ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్రమోడీ పథకాలతో ఓట్లు అడగాలి : గొల్లపూడి విజయలక్ష్మి



**ప్రజాపక్షం/మోత్కూర్:** మహిళలు నరేంద్ర మోడీ సంక్షేమ పథకా లను ప్రతి ఇంటికి చేర్చి, బిజెపి పార్టీకి ఓట్లు అడగాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి విజయలక్ష్మి అన్నారు. ఆదివారం మోత్కూర్‌లో మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ కస్తూరి మాధురి అధ్యక్షత జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకా లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని విరివిగా ప్రచారం చేయాలని అన్నారు. మోడీ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేసి, బిజెపి భువనగిరిపార్ల మెంటుఅభ్యర్థి డాక్టర్ బూర నరసయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మాధవి, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు చాడ మంజుల, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు యేష బోయినరమణ, బిజెపి మండల అధ్యక్షులు పోచం సోమయ్య, మహిళా నాయకురాలు మధు సోమేశ్వరి, మధు సునీత, కొనతం జ్యోతి, పెరంబోత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కంఠమహేశ్వరుని ఆలయ శంకుస్థాపన



**ప్రజాపక్షం/కోదాడ:** గౌడ్ల ఆరాధ్య దైవమైన కంఠమ హేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరికి లభించాలని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్య క్షులు, ప్రముఖ న్యాయవాది కెఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. ఆదివారం మునగాల మండలం నర్సింహు లగూడెం గ్రామంలో కంఠమహేశ్వరస్వామి నూతన ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. కంఠమహేశ్వరస్వామి చల్లని చూపులు అంద రికి ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటే శ్వర్లు,బెల్లంకొండవెంకటేశ్వర్లు, న్యాయవాది ఉయ్యాల నరసయ్య, గోసుల రాజేష్,పెద్ది నాగరాజుగౌడ్, శ్రీకాం త్‌గౌడ్, గౌడ సంఘం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా కోదండ రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్ట ణంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం, దేవతా మూర్తుల విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆది వారం అంగరంగవైభవంగా కన్నుల పండువగా జరి గాయి.దేవతామూర్తుల విగ్రహాల ప్రాణ ప్రతిష్ట అనం తరం దివ్య మంగళరూపాలలో దర్శనమిచ్చిన కోదండ రాముడు, సీతాసమేత లక్ష్మణ్, ఆంజనేయస్వామివా ర్లను భక్తులకు దర్శించుకుని తన్మయత్వం పొందారు. వేదపండితులు ఉప్పల ఫణీంద్రశర్మ, నెమ్మాని వెంకట రమణమూర్తిల నేతృత్వంలో ఉదయం గణపతిపూజ, పుణ్యాహవాచనం, గర్తన్యాసం, 10:52 నిమిషాలకు యంత్రస్థాపన విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.భారీ క్రేన్ల సహాయంతో రాతిశిల ధ్వజస్తంభాన్ని నిలబెట్టారు. భక్తులు రాగి,ముత్యం, పగడం, నవధాన్యాలు పూజా ద్రవ్యాలు నెలకొల్పిన స్థలంలో కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అష్టబలి, కుంభబలి అనం తరం స్వామివార్ల ఉత్సవ విగ్రహాలకు శాంతి కళ్యాణం జరిపించారు. పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బంధుమిత్రులు పెద్ద ఎత్తున హాజరు కాగా దాతల సహకారంతో 15 వేల మందికి మహా అన్నదానం చేశారు.

# 230మందికి వైద్య పరీక్షలు



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 107వ ఉచిత వైద్య శిబిరం మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామం నందు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్ర మంలో డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులను గురించిన అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా మన శ్రీ ఆర్కే హాస్పిటల్ భువనగిరి పట్నం నందు స్థాపించి పది సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా పదవ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా అతి తక్కువ ఖర్చుతో స్త్రీల కొరకు సర్జరీ సౌకర్యాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ వైద్య శిబిరం నందు 230 మంది గ్రామ ప్రజ లకు వివిధ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చావా ఆశ్లేష, ఆస్పత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వడదెబ్బ మృతుడి కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** వడదెబ్బ తగిలి మృతి చెందిన వ్యవసాయ కూలీ కుటుంబానికి యువత చేయూతనందించారు. నల్లగొండ మండలం చందన పల్లి గ్రామానికి చెందిన గన్నేపాక కొండయ్య (48) కి వడ దెబ్బ తగిలి ఇటీవల మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి కుటుంబం రోజూ కూలీ చేస్తేనే పూట గడిచే పరిస్థితి ఉండడంతో ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఇది గమనించి వారి ఆర్థిక దీనస్థితి చూసి మానవతా దృక్పథంతో స్పందించి గ్రామ యువ కులు డాక్టర్ రామాచారి, కాశిమల్ల విజయ్ ఆధ్య ర్యంలో గ్రామ ప్రజలందరి సహాయ సహకారాలతో రూ.26000 నగదు, 25 కేజీల బియ్యాన్ని మృతుని భార్య చిట్టెమ్మ, కుమారులు లవ, కుశలకు ఆదివారం అందించారు.

# 'కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ '



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కార్యకర్తలకు అండగా బిఆర్ ఎస్ ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని కల్యాపల్లి గ్రా మానికి చెందిన బీసీ సెల్ నియోజకవర్గ నాయకులు యల్లావుల గురుమూర్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడంతో ఆదివారం శ్రీనివాస్‌గౌడ్ గురుమూర్తిని పరామర్శించారు.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్ ఎస్ అధికారంలోకి రానంత మాత్రాన కార్యకర్తలు భయపడవద్దని, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అండగా ఆదుకుంటారని అన్నారు.

# అక్రమ నల్లా నీటి వ్యాపారులపై చర్యలకు డిమాండు

**ప్రజాపక్షం/మునగాల:** గ్రామంలో అక్రమంగా నల్లా కనెక్షన్ అర్ధరాత్రి ఏర్పాటు చేసుకుని నీటి వ్యాపారం చేసే వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకో వాలని నర్సింహపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నర్సింహపురంలో నీటి ఎద్దడి నెలకొన్న కొంతమంది ఓవర్ హెడ్ ట్యాంక్ వెళ్లే మెయిన్ పైపులైన్‌కి అర్ధరాత్రి అక్రమంగా నల్లా కనెక్షన్ ఏర్పాటు చేసుకోని నీటి వ్యాపారం చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు.అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# చామల నామినేషన్‌కి భారీగా తరలిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్ల మెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్‌కి మండలం నుండి మండల నాయకులు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్య కర్త కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, ఆలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నంద రాజు గౌడ్, ఎంపీటీసీ శ్రీహరి నాయక్, జంగారెడ్డి, కృష్ణారెడ్డి, రాజు నాయక్, మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ సెల్ సలీం, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బాబు, శ్రీను నాయక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణలో చుండూరు ప్రసాద్ కృషి ప్రశంసనీయం : డాక్టర్ అందె సత్యం

**ప్రజాపక్షం/కోదాడ:** పాలక వర్గాలు సంస్కరణలపే రుతో విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేస్తున్నారని ఆర్థిక సామాజిక విశ్లేషకులు, కెఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అందె సత్యం ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం కోదాడ మున్సిపాలిటి పరి ధిలోని తమ్మర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు చుండూరు ప్రసాదరావు ఉద్యోగ విరమణ, అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు చుండూరు ప్రసాద రావు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు చైతన్యవంతులు కావాలన్నారు. ఐక్య ఉద్యమాలతోనే విద్యారంగ సమస్యలు పరిష్కరింపబడతాయని అన్నారు. ఎంఇవో సలీంషరీఫ్ మాట్లాడుతూ ప్రసాద రావు విద్యాభివృద్ధితో పాటు పాఠశాలల్లో మౌళిక వస తుల కల్పనకు అందించిన దాతృత్వాన్ని అభినందిం చారు. టిఎస్‌యూటిఎఫ్ సంఘ బలోపేతానికి ప్రసాద రావు పాత్ర చిరస్మరణీయమని యూటిఎఫ్ నాయ కులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు రాజు, టిఎస్‌యూటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యా కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# బందారపు మధు మాతృమూర్తికి నివాళి

**ప్రజాపక్షం/ఆలేరు :** బీసీ సెల్ ఆలేరు మండల అధ్య క్షులు బందారపు మధు మాతృమూర్తి ఇటీవల అనారో గ్యంతో మరణించగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయ కులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిర్లా ఫౌండేషన్ మండల అధ్యక్షులు లగ్గాని కుమార్, సీనియర్ జర్నలిస్టు సిరిగిరి స్వామి, నాయకులు భీమగాని శ్రీనివాస్, జాని సుధాకర్, సిద్ధా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల మద్దతుతో బిజెపి ఎంపి గెలుపు ఖాయం

### నాయకులకు, కార్యకర్తలకు

### బూర నర్సయ్యగౌడ్ దిశా నిర్దేశనం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** అన్ని వర్గాల మద్దతుతో పాటు పార్టీలకతీతంగా అత్యధిక మెజార్టీతో భువనగిరి పార్లమెంటరీ అభ్యర్థి ఎంపిగా తన గెలుపు ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. భూదాన్ పోచంపల్లిలో ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ గెలుపు కోసం ముఖ్య నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం శివారెడ్డిగూడెం బిఆర్ఎస్ కార్యకర్తలు వార్డ్ మెంబర్లు 50 మంది ఆయన సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్నెం శివకుమార్,అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి,మండల పట్టణ శాఖ అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్, డబ్బింగ్ కార్ సాహెష్, ప్రధాన కార్యదర్శులు బైరు వెంకటేష్ గౌడ్, నాయకులు చేనేత జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం,ఓబిసి మండల కన్వీనర్ దోస పాటి,కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఒంటెద్దు సత్యం,అంజయ్య,పల్లెకాడి బసవయ్య, నోముల గణేష్, బండిరాల సుశీల, చీరాల లింగయ్య, తండ రమేష్, సైదగాని స్వామి, నారి శ్రీరాములు, ఎర్రవాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్వ్యూలను ఎత్తివేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సివిల్స్ పరీక్షల్లో ఇంటర్వ్యూ విధానాన్ని ఎత్తివేయాలని, దీనివల్ల ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన సివిల్స్ పరీక్షా ఫలితాల్లో అనన్యారెడ్డికి రాత పరీక్షలో 875 మార్కులు రాగా ఇంటర్వ్యూలో 190 మార్కులు వేశారని, ఆమె జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించిందని అన్నారు. అదే ఓబీసీ వర్గాలకు చెందిన ఐశ్వర్యం ప్రజాపతి అనే విద్యార్థికి రాత పరీక్షలో 890 మార్కులు వచ్చాయని, కాని ఇంటర్వ్యూలో కేవలం 154 మార్కులు మాత్రమే శారని, బీసీల పట్ల పక్షపాతి ధోరణి స్పష్టంగా కనపడుతుందన్నారు. ఇలా ఎంతోమంది ఓబీసీలు రాత పరీక్షలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరుస్తున్నా కావాలనే ఓబీసీలకు ఇంటర్వ్యూలో తక్కువ మార్కులు వేస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, శేఖర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే గురుకుల విద్యార్థిని బలి తీసుకుంది

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** భువనగిరి పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల హాస్టల్‌లో ఫుడ్ పాయిజనింగ్‌తో చనిపోయిన ప్రశాంత్ మృతికి కారణం మొత్తం ప్రభుత్వ యంత్రాంగమని ప్రశాంత్ మృతి అందరి హృదయాలను కలిచి వేసిందని అధికారులు పోలీసులు మొత్తం మానవ హక్కులను ఉల్లంఘించారని సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి యండి జహంగీర్ ఆరోపించారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు. ఆదివారం పోచంపల్లి మండలం పరిధిలోని జుబ్లక్ పల్లి గ్రామంలో ప్రచార కార్యక్రమంలో ఆయన అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. అలాగే ఇటీవలే చనిపోయిన హాస్టల్ విద్యార్థి కుటుంబాన్ని వద్దకు వెళ్లి తల్లిదండ్రులను ఓదార్చి జరిగిన ఘటన గురించి తెలుసుకున్నారు. మొత్తం ఈ ఘటన పైన సమగ్ర విచారణ జరపాలని దీనికి జిల్లా కలెక్టర్ పూర్తిగా బాధ్యత వహించాలని సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉన్న అధికారులందరినీ సస్పెండ్ చేయాలని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రశాంత్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జగదీష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి ఉన్నారు.

## ‘నామినేషన్ ర్యాలీకి తరలిరండి’



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గానికి ఈ నెల 22న కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్ వేస్తున్నానని బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సన్నాహాక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి సుమారు 30వేల మంది కార్యకర్తలు నామినేషన్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.ఈసారి నల్లగొండ గడ్డపై బిజెపి జెండా ఎగురడం ఖాయమని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ సైదిరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కేంద్రం మంత్రి కిరణ్ రిజీజు, కామారెడ్డి ఎంఎల్‌ఏ వెంకటరమణారెడ్డి పాల్గొంటున్నారని తెలిపారు. సమావేశంలో పార్లమెంటు ఇంచార్జీ చాడ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి,పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్,పోతేపాక సాంబయ్య, పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, మిర్యాల వెంకటేశం, ఫకీరు మోహన్ రెడ్డి, కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, దాయం భూపాల్ రెడ్డి, కంకణాల నాగిరెడ్డి , బొగరి అనిల్‌కుమార్, పల్లె ప్రకాష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రెవల్లి కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగైదు గ్రూపులకే ఉపాధి పనులు

**ప్రజాపక్షం/అనంతగిరి:** మండలంలోని వాయిలసింగారం గ్రామంలో 25 గ్రూపులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం నాలుగైదు గ్రూపులకు మాత్రమే పని కల్పిస్తున్నారని ఉపాధి కూలీలు ఆరోపణలు చేస్తున్నారు.ఏదైనా అంటే అధికారులు ఎన్నికల కోడ్ ఉంటూ సాకు చెబుతున్నారని మరి ఎలక్షన్ కోడ్ ఉన్నప్పుడు అన్ని గ్రామాలలో పనులు ఎలా చేయిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం నీటి సమస్యతో పూర్తి స్థాయిలో పంటలు పండకపోవడంతో గ్రామాలలో ఉపాధిహామీ పని కోసం గ్రామస్తులు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ అధికారులు అలసత్వం కారణంగా పనిలేకుండా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఒక్క వాయిలసింగారం మాత్రమే కాదు దాదాపు మండలంలోని అన్ని గ్రామాలలో ఇదే తంతు జరుగుతుంది. ఉపాధిహామీ అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఫీల్డ్ అసిస్టెంట్‌లు గ్రామాల్లో రాజ్యమేలుతున్నారు. గతంలో మాదిరిగానే భారీ స్థాయిలో ప్రభుత్వ ధనాన్ని పక్కదారి మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామాల్లో ఫీల్డ్‌కు వెళ్లి కూలీలు చేసిన పనికి కొలతలను వేసి ఎంబిలు చేయాల్సి ఉంది కానీ ఇవేమీ లేకుండా ఫీల్డ్ అసిస్టెంట్స్ వారే టెక్నికల్ అసిస్టెంట్ అవతారం ఎత్తి కొలతలను వేసి టెక్నికల్ అసిస్టెంట్లకు పంపిస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు వేసిన కొలతలను బేరిజు వేసుకుని ఎంబి చేయడం జరుగుతుంది. ఏపివో టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ ఉన్నతాదికారులకు రిపోర్టు ఇచ్చేందుకు మాత్రమే వెళ్లి ఫోటోలు పంపిస్తున్నారు. కానీ పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయడం లేదు. దీని ద్వారా అర్హులు ఉపాధిహామీ పథకాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారు. గత రెండు సోషల్ ఆడిట్లో అనేక అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. అయినా వీరి వైఖరి మారడం లేదు.ఎంపిడివో, పిడి,జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం అనంతగిరి మండలంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

## వాహనాల్లో తరలిన నాయకులు, కార్యకర్తలు



ప్రజాపక్షం/తిరుమలగిరి: భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండల కేంద్రం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీగా వాహనాల్లో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, తుంగతుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ వచ్చన్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మీలాల్ నాయక్, పేరాల వీరేష్, మాజీ వైఎస్ ఎంపీపీ సుంకరి జనార్ధన్, కందుకూరి లక్ష్మయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## వైభవంగా వీరాంజనేయ, మల్లికార్జున శిలామూర్తుల ప్రతిష్ఠ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలోని పెద్ద బండ గొల్లగూడ 20వ వార్డు నందు శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి వార్ల శిలామూర్తుల ప్రతిష్టాపన మహోత్సవ సందర్భంగా ఆదివారం వేద పండితులు ఆదిత్య శర్మ నిర్వహణలో శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపనలు, ధ్వజస్తంభారోహణ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక కలిగివున్నప్పుడే ప్రశాంతత నెలకొంటుందన్నారు. పెద్దబండలో స్వామివారిల విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభారోహణ చేసుకోవడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ గోగుల శ్రీనివాస్ యాదవ్, దేవాలయ చైర్మన్ నోముల యాదయ్య, మన్నేశంకర్, సలీం, అల్లి సుభాష్ యాదవ్, కొత్త అశోక్, చిన్న, సైదులు, శంకర్, సాయి, భక్తులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి మండలంలోని గద్దగూడుతండాలో చోటు చేసుకుంది. మృతుని తల్లి ఇస్లావత్ సైదమ్మ తెలిపిన వివరాల ప్రకారం గద్దగూడు గ్రామానికి చెందిన ఇస్లావత్ బాలాజీనాయక్ (30)ను భార్య సైదమ్మ, బావమరిది రాముడు, సడ్డకుడు కిరణ్‌లు గత కొంతకాలంగా తిట్టడం, కొట్టడం జరుగుతుండడంతో మనస్తాపానికి తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపింది. ఆత్మహత్యకు ప్రేరేపించాన్న ఆరోపణలపై ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.నరేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్తానిక మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం తల్లికి అప్పగించినట్లు తెలిపారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు అయితబోయిన లింగయ్య మృతి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్:** మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు అయితబోయిన లింగయ్య (80) ఆదివారం హైద్రాబాద్‌లో అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు నలుగురు సంతానం కాగా సిపిఎం గ్రామ కమిటి సభ్యులుగా అయితబోయిన వెంకన్న, సత్యం సిపిఎం గ్రామ కార్యదర్శిగా, పురుషోత్తం ఆర్టీసీ డ్రైవర్‌గా, రాంబాబు టెన్ టీవి జర్నలిస్టుగా పని చేస్తున్నారు. లింగయ్య అంత్యక్రియలు స్వగ్రామంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా లింగయ్య మృతి పట్ల స్థానికులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు.